ఎన్నికలకు సన్నద్ధమే లక్ష్యం

కీలక గ్రామాలలో పర్యటిస్తున్న అంబటి



సత్తెనపల్లి నుంచి ఉప్పలపాడు వరకు బైకు ర్యాలీ నిర్వహించిన అంబటి, నాయకులు

రాజుపాలెం సార్వత్రిక ఎన్నికల వేళ క్షేత్ర స్థాయి నాయకత్వాన్ని బలోపేతం చేసేందుకు కీలకమైన గ్రామాల్లో జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు వినూత్నంగా బులెట్‌పై పర్యటిస్తున్నారు. పార్టీ శ్రేణులందరు వందలాది సంఖ్యలో ద్విచక్ర వాహనాలపై అంబటిని అనుసరిస్తున్నారు. గత కొద్ది రోజులుగా జరుగుతున్న యాత్ర ఆసక్తికరంగా సాగుతోంది. కీలకమైన గ్రామాలను ఎంపిక చేసుకుని అక్కడ లోపాలను సరి చేసుకునేందుకు, పార్టీకి దూరంగా ఉన్నవారిని హక్కున చేర్చుకునేందుకు, సమన్వయ లోపాన్ని సరిచేసి నాయకులందరిని ఏకతాటిపై తీసుకువస్తున్నారు. ద్విచక్ర వాహనాలతో గ్రామాలకు చేరుకుని స్థానికంగా ఉన్న నేతలతో సమన్వయం చేసుకుని ప్రజలతో మమేకమవ్వడంతో గ్రామస్తుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. సోమవారం సత్తెనపల్లి నుంచి ఉప్పలపాడు వరకు మంత్రి అంబటి రాంబాబు 600 బైకులతో ర్యాలీగా మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరి, మాళి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ దొంతిరెడ్డి సునీత, వాసరెడ్డి, జేసీసీ కన్వీనర్, సర్పంచ్ పులిబండ్ల అశోక్, మాజీ ఎంపీపీ వేల్పుల వెంకటేశ్వర్లు ల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిన జనసేన నాయకులు



ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన జనసేన పార్టీ కాపుసంఘ నేతలు



టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన ముస్లిం కుటుంబాలతో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



చల్లగరిగలో తిరిగి వైఎస్సార్ సీపీకి చేరిన వారితో ఎమ్మెల్యే శంకరరావు.



మాదిపాడులో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే శంకరరావు

అచ్చంపేట : జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, చంద్రబాబు మాయలో కూరుకుపోవడాన్ని జీర్ణించుకోలేని పలువురు నాయకులు ఆపార్టీకి మూకుమ్మడి రాజీనామాలు చేసి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో సోమవారం సాయంత్రం వైఎస్సార్ సీపీలో చేరారు. ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి వారికి సాదరంగా ఆహ్వానం పలికారు. పెదకూరపాడు జనసేన అధికారప్రతినిధి దేశెట్టి అనంతరామయ్య, కాపుసంఘ, జనసేన పార్టీ నాయకులు లక్ష్మీశెట్టి పార్థసారధి, మలిశెట్టి నాగేశ్వరరావు, ఏపూరి రాంబాబు, జనసేన్ అచ్చంపేట పార్టీ అధ్యక్షుడు నీలం ప్రసాద్, ఆపార్టీ మండల ఉపాధ్యక్షుడు మన్నెం జనార్దన్, నాగిశెట్టి వెంకటేశ్వరరావు తదితరులు వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మామనే వెన్నుపోటు పొడిచిన చంద్రబాబుకు పవన్ కళ్యాణ్‌ను మోసం చేయడం వింతేమి కాదన్నారు.

టీడీపీ నుండి 30 ముస్లిం కుటుంబాలు

అచ్చంపేటకు చెందిన 30 టీడీపీ ముస్లిమ్ మైనారిటీ కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరారు. వారందరికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో షేక్ మాబూ సుభాని, షేక్ హుస్సేన్‌బి, షేకి బాజీవలి, పఠాన్ బాజీ, పఠాన్, మస్తాన్‌వలి, దస్తగిరి, మదార్‌సా, నాగుల్, కపూర్, మిర్సా, పాపి, నాగుల్, ఒమర్, మస్తాన్‌వలి, కాలేషా, జాన్‌బి, ఫక్రుద్దీన్,నాగులుమీరా, లాలు, దాదావలి, అల్లాభక్షు, మస్తాన్‌బి, దోయా, నాగుల్‌బి, రంజాన్‌బి, మస్తాన్‌బి తదితర కుటుంబాలవారు వైఎస్సార్ సీపీలో చేరారు.

చల్లగరికలో : చల్లగరిక గ్రామానికి చెందిన యాంపొంగు జాన్, షేక్ జాన్ సాహెబ్ టీడీపీలో చేరి పొరపాటు చేశామని తిరిగి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు.

మాదిపాడులో : మండలంలోని మాదిపాడు గ్రామానికి చెందిన జనసేన కార్యకర్తలు తోట శ్రీను, తోట వెంకట్రావు, రెడితి రాము, కోటకొమ్ముల బాలకృష్ణ, అచ్చంపేటకు చెందిన చిట్టెంశెట్టి నరేంద్రకుమార్, షేక్ జాని తదితరులను ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పార్టీ కండువాలతో ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్సీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలు



ఎమ్మెల్యే నంబూరుశంకరరావు సమక్షంలో వైఎస్సార్సీపీలో చేరిన గ్రామ టీడీపీ కార్యకర్తలు

అందుకూరు (క్రోసూరు) : క్రోసూరు మండలం అందుకూరు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు దేవరకొండ సుబ్బారావు(ఆర్ఎంపీ), చిల్కా రాణిమ్మ, సంపూర్ణమ్మ, పాటిబండ్ల బాలశౌరి, కలకోటి సంపూర్ణమ్మ, సిద్దెల రాంబాబు, అనుముల గుర్తి యువ నాత్ , కంభంపాటి సురేష్, అమరావతి ఏడుకొండలు సోమవారం వైఎస్సార్సీపీలో చేరారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు స్వయంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం వైఎస్ జగన్ నేతృత్వంలో ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు నచ్చి చాలామంది వైఎస్సార్సీపీలో చేరుతున్నారని ఎమ్మెల్యే చెప్పారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్సీపీ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పి.కోటయ్య, మేదరరోశయ్య,గ్రామసర్పంచ్ కుమారుడు జంగా నవీన్,తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు పాటించాలి

సత్తెనపల్లి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణ



మాట్లాడుతున్న ఆర్డీఓ మురళీకృష్ణ, పక్కన ఏఆర్వోలు ఉష, షమ్మి

సత్తెనపల్లి : సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పీఓలు, ఏపీవోలు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు తప్పకుండా పాటించాలని సత్తెనపల్లి ఆర్డీవో, నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.మురళీకృష్ణ చెప్పారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సోమవారం పీవోలు, ఏపీఓలకు 14 మంది అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మురళీకృష్ణ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ స్టేషన్ కీలక బాధ్యతలు పీఓ, ఏపీఓలపైనే ఆధారపడి ఉంటాయన్నారు. మాస్టర్ ట్రైనర్లు చెప్పే ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అవగాహన కలిగి విధులు నిర్వహించాలన్నారు. అలాగే పోస్టల్ బ్యాలెట్లకు సంబంధించి ఫారం-12 కూడా స్వీకరించాలన్నారు. ఈ సందర్భంగా ఈవీఎంల ట్రైనింగ్, మాక్ పోలింగ్, ఏ ఏ ఫారాలు పూర్తి చేయాలి వంటి వాటిపై మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇచ్చారు. శిక్షణ అనంతరం ఎన్నికల నిర్వహణ పై మూల్యాంకన పరీక్షను 20 మార్కులకు నిర్వహించారు. శిక్షణలో ఏఆర్వోలు మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మి, తహశీల్దార్లు సిహెచ్ ఉష (సత్తెనపల్లి), ఎల్ లక్ష్మీనారాయణ (నకరికల్లు, రాజుపాలెం), పి. శింగారావు (ముప్పాళ్ళ), ఎన్నికల విభాగం సీనియర్ అసిస్టెంట్ బోస్‌బాబు, 673 మంది పీఓలు, ఏపీవోలు హాజరయ్యారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమం

వైఎస్సార్‌సీపీ నాయకురాలు అంబటి విజయలక్ష్మి



పట్టణంలోని 22వ వార్డులో ఎన్నికల ప్రచారంలో అంబటి విజయలక్ష్మి

సత్తెనపల్లి : సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మళ్లీ రావాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు సతీమణి, వైఎస్సార్ సీపీ నాయకురాలు అంబటి విజయలక్ష్ విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని 22వ వార్డులో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అంబటి విజయలక్ష్మి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందించడం జరిగిందన్నారు. ఏనాడు ప్రజల మధ్య లేని నాయకులు మాయ మాటలు చెప్పడానికి వస్తారని, అలాంటి నేతలను నమ్మవద్దన్నారు. మంత్రి అంబటి రాంబాబు తనయ మనోజ్ఞ మాట్లాడుతూ నవరత్నాల పథకాలు కొనసాగాలంటే ముఖ్యమంత్రిగా మళ్లీ జగనే రావాలన్నారు. ముందుగా వార్డులోని అంకమ్మ తల్లి దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ గీత హాసంతి, 22,23 వార్డుల కౌన్సిలర్లు శెట్టి ఆనంద్, ఆకుల రమేష్, నాయకులు కొణతం స్వాతి, అనూష గంగారపు, శెట్టి శ్రీనివాసరావు, ఉల్లంఘుల ప్రసాద్‌బాబు, మందడపు సాయి, రాయిడి విజయ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

టీడీపీ-వైఎస్సార్‌సీపీ వర్గీయుల మధ్య వివాదం

ముప్పాళ్ళ : మండలంలోని తొండపి గ్రామంలోని ముస్లిం కాలనీలో టీడీపీ-వైఎస్సార్‌సీపీ వర్గీయుల మధ్య ఆదివారం రాత్రి వివాదం జరిగి ఘర్షణ నెలకొంది. ముస్లిం కాలనీలోని టీడీపీ వర్గీయుడైన సాదిక్ ఆటోతో రోడ్డు మలుపు తిరిగే సమయంలో పక్కనే నిలబడి ఉన్న మహిళ పట్ల దురుసుగా ప్రవర్తించాడు. గమనించిన వైఎస్సార్‌సీపీ కి చెందిన సుభాని అనే అతను మందలించి పంపించాడు. మనసులో పెట్టుకున్న సాదిక్ ఇంటికి వెళ్ళి తన వర్గీయులతో సుభాని పై దాడి చేసేందుకు వచ్చాడు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య వివాదం చెలరేగి ఘర్షణ వాతావరణం నెలకొంది. సయ్యద్‌బాజీ అనే వ్యక్తికి స్వల్ప గాయాలు కావటంతో చికిత్స నిమిత్తం సత్తెనపల్లి ఆసుపత్రికి తరలించారు. జరిగిన సంఘటనపై బాజీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హాజరతయ్య తెలిపారు. శాంతిభ్రద్రతల దృష్ట్యా గ్రామంలో పోలీస్‌పికెట్ ఏర్పాటు చేసినట్లు ఎస్సై తెలిపారు.

క్లుప్తంగా

22న నంబూరు శంకరరావు నామినేషన్



అచ్చంపేట : పెదకూరపాడు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఈనెల 22న పెదకూరపాడులో నామినేషన్ వేయనున్నట్లు ఎమ్మెల్యే నమూరు శంకరరావు తెలిపారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శనివారం ఆయన మండల స్థాయి ముఖ్య నాయకులతో మాట్లాడారు. గత 5 సంవత్సరాల కాలంలో సీఎం జగన్ మోహనరెడ్డి అందించిన సుపరిపాలన మరో అయిదేళ్ల కొనసాగేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మద్దతు తెలపాలన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చానని, పెదకూరపాడు నియోజకవర్గంలో ప్రధానమైన గ్రామాలన్నింటికీ పక్కా రోడ్లు వేయించానన్నారు. ప్రతి గ్రామంలో సచివాలయాలు, హెల్త్ సెంటర్లు, రైతుభరోసా కేంద్రాలు నిర్మించి గ్రామ స్వరాజ్యాన్ని నెలకొల్పామని చెప్పారు. నవరత్నాల పథకాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాయన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తుమ్మా విజయప్రతాప్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ చిల్కా చంద్రయ్య, ఎంపీపీ భూక్యా రజనీకృష్ణానాయక్, నియోజకవర్గ నాయకులు గంగాధరరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ సీహెచ్‌ఎస్సార్కే సాయిరెడ్డి, వైస్ ఎంపీపీ గంగసాని బాబు, ఎన్జీరంగా వ్యవసాయ యూనివర్శిటీ మాజీ డైరెక్టర్ నెల్లూరి చంద్రబాబు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు సాతర్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యంతోనే అగ్ని ప్రమాదాలకు చెక్

సత్తెనపల్లి అగ్నిమాపక కేంద్రం అధికారి ఎమ్‌వి సుబ్బారావు




సత్తెనపల్లి : ప్రజలను చైతన్యవంతులను చేయడం ద్వారా అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని సత్తెనపల్లి అగ్నిమాపక కేంద్రం అధికారి ఎమ్‌వి సుబ్బారావు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా సోమవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్, తాలూకా సెంటర్, రైల్వే స్టేషన్ ప్రాంతాల్లో వారోత్సవాల కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. వాల్ పోస్టర్లను ముఖ్యమైన ప్రాంతాల్లో అంటించి అగ్నిమాపక వారోత్సవాల గురించి వివరిస్తూ అగ్ని ప్రమాదాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ ఎక్కువగా అగ్ని ప్రమాదాలు అజాగ్రత్త వల్లే సంభవిస్తాయని, ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తే చాలా వరకు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుందన్నారు. ఈ నెల 20వ తేదీ వరకు అన్ని వర్గాల ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సీనియర్ లీడింగ్ ఫైర్‌మాన్‌లు షేక్ గౌస్, ఆర్ హుస్సేన్, డ్రైవర్ ఆపరేటర్ సాగర్‌బాబు, ఫైర్‌మాన్‌లు మోహన్‌బాబు, శ్రీనివాసరావు, మహేందర్‌రెడ్డి, సుభాని, గోవిందు, నాగేశ్వరరావు, హోమ్‌గార్డ్ షేక్ బాజీ పాల్గొన్నారు.

13 మంది వలంటీర్లు రాజీనామా

ముప్పాళ్ళ : మండలంలోని ఇరుకుపాలెం గ్రామ సచివాలయం పరిధిలోని 13 మంది వలంటీర్లు స్వచ్ఛందంగా సోమవారం రాజీనామా పత్రాలు అందించారు. నిస్వార్థంగా ప్రజలకు సేవలందిస్తుంటే ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నాయకులు రాజకీయం చేస్తూ మానసిక క్షోభకు గురి చేస్తుండటాన్ని జీర్ణించుకోలేక పోతున్నామని వలంటీర్లు దుమాల విజయ్, తలతోటి బాబు, తురకా నవీన్, దేవరకొండ గోపి, తలపల గోపి, ఆవులమంద గాయత్రి, నల్గొండ మాదవి, నల్గొండ పుష్పలత మరికొంత మంది వలంటీర్లు తెలిపారు. తమ రాజీనామా పత్రాలను ఎంపీడీవో పీ.శ్రీకృష్ణకు అందించారు.

దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి



క్రోసూరు : సీఎం జగన్‌మోహన్ రెడ్డిని హత్య చేసేందుకు పక్కాగా కుట్ర చేసిన వారిని, దాడి చేసిన నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని క్రోసూరు ఏఎంసీ వైస్ చైర్మన్ గార్లపాటిదాసు అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో గార్లపాటి దాసు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి వస్తున్న ఆదరణ, తొలి నాలుగు సిద్ధం సభలు విజయవంతం కావడాన్ని చూసి తట్టుకోలేక తెలుగుదేశం పార్టీ కూటమి నేతలు చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ కుట్రపూరితంగా హత్యాయత్నానికి సిద్ధపడ్డారని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి దుర్మార్గమైన చర్యలు ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. జగన్‌పై హత్యాయత్నం కుట్రలో పాల్గొన్న వారిని పోలీసు అధికారులు , సిట్ గుర్తించి వెంటనే అరెస్టు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని నిందితులను కఠినంగా శిక్షించాలని గార్లపాటి దాసు డిమాండ్ చేసారు.

వలంటీర్లు మూకుమ్మడి రాజీనామా

- సత్తెనపల్లి పట్టణంలో 27 మంది రాజీనామా
- సత్తెనపల్లి రూరల్ మండలం నుంచి 64 మంది రాజీనామా



మున్సిపల్ మేనేజర్ సాంబశివరావుకు రాజీనామా పత్రాలు అంది స్తున్న వలంటీర్లు



రాజీనామా పత్రాలు చూపుతున్న పెద్దమక్కెన వలంటీర్లు

సత్తెనపల్లి : ప్రతిపక్ష నేత చంద్రబాబు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేసిన ఆరోపణలకు మనస్తాపం చెందిన వలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామా చేస్తున్నారు. పట్టణంలోని 1, 5, 13, 14, 15 సచివాలయాల నుంచి 27 మంది వలంటీర్లు స్వచ్ఛందంగా సోమవారం రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా పత్రాలను మున్సిపల్ మేనేజర్ సాంబశివరావుకు అందజేశారు.

సత్తెనపల్లి రూరల్ నుంచి 64 మంది

సత్తెనపల్లి మండలంలోని పలు గ్రామాల నుంచి వలంటీర్లు సోమవారం స్వచ్ఛందంగా రాజీనామాలు చేశారు. మండలంలోని కంకణాలపల్లి నుంచి ఆరుగురు, పెద్దమక్కెన నుంచి 18 మంది, ఫణిదం-1 నుంచి 17 మంది, ఫణిదం-2 నుంచి ఇరువురు, భీమవరం నుంచి 8 మంది, గుడిపూడి నుంచి నలుగురు, పాకాలపాడు నుంచి 9 మంది, మొత్తం 64 మంది రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఎంపీడీవో జగదీష్ కు అందించారు.

74 మంది గ్రామ వలంటీర్లు రాజీనామా

రాజుపాలెం : మండలంలోని పలు గ్రామాల నుంచి 74 మంది గ్రామ వలంటీర్లు రాజీనామా చేసినట్లు ఇన్‌ఛార్జి ఎంపీడీవో రామకృష్ణప్రసాద్ సోమవారం తెలిపారు. అనుపాలెం నుంచి 18 మంది గ్రామ వలంటీర్లు, దేవరంపాడు నుంచి ఆరుగురు, అంచులవారిపాలెం నుంచి ఒక్కరు, బలిజేపల్లి నుంచి 14 మంది, ఇనిమెట్ల నుంచి ఒక్కరు, కొత్త బోధనం నుంచి ఆరుగురు, పెదనెమలిపురి నుంచి 10మంది, రాజుపాలెం నుంచి ఒక్కరు, ఉప్పలపాడు నుంచి 10 మంది రాజీనామా చేసినట్లు తెలిపారు. వారి రాజీనామా పత్రాలను పరిశీలించి ఆమోదం తెలిపినట్లు ఇన్‌ఛార్జి ఎంపీడీవో తెలిపారు.

స్వచ్ఛందంగా వలంటీర్ల రాజీనామా

నకరికల్లు : మండలంలోని పలుగ్రామాల వలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. మండలంలోని చీమలమర్రి, గుండ్లపల్లి, నకరికల్లు గ్రామాలకు చెందిన పలువురు వలంటీర్లు తమ బాధ్యతలకు రాజీనామా చేస్తూ ఎంపీడీఓకు రాజీనామా పత్రాలు అందజేశారు. సంక్షేమపథకాలు అందిస్తున్న జగనన్నకు తోడుగా నిలిచేందుకు అడ్డుగా ఉన్న వాలంటీర్ బాధ్యతలకు స్వచ్ఛందంగా రాజీనామా చేశామని, జగనన్నకు తోడుగా ఉంటామన్నారు. అనంతరం వైఎస్సార్‌సీపి మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డిని కలసి రాజీనామా విషయం తెలిపి ప్రభుత్వ ప్రచార కార్యక్రమాల్లో తమ సేవలు వినియోగించుకోవాలని కోరినట్లు తెలిపారు.

రాజశ్యామల యాగంలో ఎమ్మెల్యే శంకరరావు దంపతులు



యాగంలో ఎమ్మెల్యే దంపతులు

అచ్చంపేట : శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో గత ఐదు రోజులుగా జరుగుతున్న ఆలయ ప్రతిష్టా మహోత్సవాలు సోమవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని కోరుతూ ఆలయ నిర్వాహకులు రాజశ్యామల మహాయోగ యాగం చేశారు. అందులో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, నంబూరు వసంత కుమారి దంపతులు యాగక్రతువు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు వారికి పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. శ్రీ షిరిడిసాయి, పర్తిసాయి, విఘ్నేశ్వర, దత్తాత్రేయ, గాయత్రి, పంచముఖ అభయ ఆంజనేయస్వామి వార్ల దేవాలయాల ప్రతిష్టా వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించారు. శ్రీ అభయ ఆంజనేయస్వామి, శ్రీగురు దక్షిణామూర్తి, శ్రీ గాయిత్రీదేవి నూతన విగ్రహాలను ప్రతిష్టించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. పలు గ్రామాలనుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి ప్రతిష్టా మహోత్సవాలను తిలకించారు.

దిడుగులో వైఎస్సార్‌సీపీ ఇంటింటి ప్రచారం

నియోజవర్గ వైఎస్సార్‌సీపీ నాయకురాలు నంబూరు వసంతకుమారి



దిడుగులోఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న నంబూరు వసంతకుమారి, తదితరులు

అమరావతి : గత ఐదేళ్లలో రాష్ట్రంలో జగన్నన అందించిన సుపరిపాలనతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉన్నారని నియోజవర్గ వైఎస్సార్‌సీపీ నాయకురాలు నంబూరు వసంతకుమారి అన్నారు. సోమవారం మండల పరిధిలోని దిడుగుగ్రామంలో ఎస్‌సి, బిసి, ఎస్‌టి కాలనీలతో పాటుగా మెయిన్‌బజార్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం జగన్మోహనరెడ్డి అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలతో మహిళలు, రైతులు, కార్మికులు, కూలీలు ఆర్థికంగా లబ్ధి చేకూరి అభివృద్ధి చెందారన్నారు. ఏనాయకుడైన నాణ్యమైన విద్య, వైద్య అందిస్తామని చెబుతారని కాని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తాను గెలిస్తే నాణ్యమైన మద్యం ఇస్తానని చెప్పటం చూస్తే పార్టీ విధానాలు అర్థమౌతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు, గ్రామ సర్పంచ్ వింతా శ్రీలక్ష్మీ, ఎంపిటిసి శ్రీలక్ష్మీ, గ్రామ పార్టీ నాయకులు వింతా బ్రహ్మారెడ్డి, తేళ్ల రోశయ్య, విజయకుమార్, నంబూరు బాబురావు, అళ్ల శ్రీనివాసరెడ్డి, నర్సిరెడ్డి లతోపాటుకార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వైఎస్సార్సీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలు



క్రోసూరు : క్రోసూరు మండలం దొడ్లేరు టీడీపీకి చెందిన కార్యకర్తలు ప్రశాంత్, గోరంట్ల గోపి సోమవారం వైఎస్సార్సీపీలో చేరారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు స్వయంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్ జగన్ నేతృత్వంలో ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు నచ్చి చాలామంది వైఎస్సార్సీపీలో చేరుతున్నారని ఎమ్మెల్యే చెప్పారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్సీపీ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. తిరిగి సొంత గూటికి చేరిన వైఎస్సార్సీపీ కార్యకర్త : టిడిపి చెప్పిన మాయమాటలు నమ్మి ఆ పార్టీలో చేరిన వైఎస్సార్సీపీ కార్యకర్త తిరిగి సొంత గూటికి చేరారు. క్రోసూరు గ్రామానికి చెందిన షేక్ రోఫా ఎమ్మెలే నంబూరు శంకరరావు సమక్షంలో వైఎస్సార్సీపీలో చేరారు. వచ్చే ఎన్నికల్లో వైయస్సార్సీపీకి గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

సత్తెనపల్లి : రానున్న సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేందుకు ప్రజలు సహకరించాలని సత్తెనపల్లి టౌన్ సీఐ పోలూరి శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని సుగాలీ కాలనీ, రంగా కాలనీ పురవీధుల గుండా పట్టణ పోలీసులు, బలగాలతో సోమవారం ఫ్లాగ్ మార్చ్ (కవాతు) నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస రావు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణ కోసం బలగాలు పట్టణాని కి చేరుకున్నాయన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు పోలీస్ బందోబస్తు కొనసాగుతుందన్నారు. శాంతి భద్రతలు కాపాడటమే లక్ష్యంగా పని చేస్తామని, ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎవరి ఓటు వారు నిర్భయంగా, స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో పట్టణ ఎస్ఐలు ఎం సంధ్యారాణి, ఎం సత్యనారాయణ, పట్టణ పోలీసులు, బలగాలు ఉన్నారు.